www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 20 సెప్టెంబర్ 2024



'ఆదిత్య'లో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్

మాట్లాడుతున్న ముఖ్య అతిథి

ప్రజాశక్తి-మదనపల్లి

ఆదిత్య ఇంజినీరింగ్ కాలేజ్‌లో స్మార్ట్ ఇండియా 2024 కోసం ఇంటర్నల్ హ్యాకథాన్ నిర్వహించినట్లు డైరెక్టర్ డాక్టర్ రామలింగారెడ్డి తెలిపారు. కళాశాలలో భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ సహకారంతో 2024 విద్యార్థుల కోసం ఇంటర్నల్ హ్యాకథాన్ నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా, వ్యవసాయం, ఇంధనం, రవాణా గురించి అవగాహన కలిగించారు. విద్యను అభ్యసించడం వలన సమాజంలో గుర్తించబడి భవిష్యత్తులో మరింత ముందుకు పోతారని, మన దేశం యొక్క ముఖ్య వృత్తి వ్యవసాయమని, ఇంధనం గురించి స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ ప్రాముఖ్యత గురించి వివరించారు. ప్రిన్సిపల్ డాక్టర్ కె.సతీష్ బాబు మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్టిఫిషియల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఆర్.ఎం.డి.షఫీ, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

కాగుతున్న నూనె



- దిగుమతి సుంకం భారం
- ఆకాశాన్నంటుతున్న ధరలు
- లీటర్‌పై రూ.25 పెరుగుదల
- ఇప్పట్లో ధరలు తగ్గవంటున్న వ్యాపారులు
- లబోదిబోమంటున్న వినియోగదారులు

ప్రజాశక్తి- పుల్లంపేట

వంటనూనెలు సలసల కాగుతున్నాయి. దిగుమతి సుంకం 20 శాతం పెరగటం ఆయిల్ ధరల పెరుగుదలకు కారణమైంది. లీటర్ వంటనూనె ప్యాకెట్‌పై ఒక్కసారిగా రూ.20 నుంచి రూ.30 వరకు పెరిగింది. మరోపక్క నిత్యావసర సరుకులు, కూరగాయల ధరలు చుక్కలనంటుతున్నాయి. దసరా, దీపావళి పండుగలు రానున్న నేపథ్యంలో వంట నూనెల ధరలు పెరగటంతో వినియోగదారులు లబోదిబోమంటున్నారు. వంటల్లో పామాయిల్, సన్‌ఫ్లవర్, వేరుశనగ నూనెలను వినియోగిస్తారు. సన్ ఫ్లవర్, సోయా నూనెను అర్జెంటీనా, బ్రెజిల్, రష్యా, ఉక్రెయిన్ దేశాల నుంచి కేంద్రం దిగుమతి చేసుకుంటుంది. పామాయిల్‌ను ఇండోనేషియా, మలేషియా, థాయిలాండ్ దేశాల నుంచి దిగుమతి అవుతోంది. పామాయిల్, సన్ ఫ్లవర్ ఆయిల్ సోయా నూనెపై అగ్రికల్చర్, ఇన్ఫ్రాట్రక్చర్ అండ్ డెవలప్మెంట్ సెస్ వస్తువులు గతంలో ఉన్న దిగుమతి సుంకం 5.5 నుంచి 27.5 శాతం పెంచింది. రిఫైండ్ పామాయిల్ సోయా నూనె సన్ ఫ్లవర్ ఆయిల్ పై దిగుమతి సుంకం గతంలో ఉన్న 15.75 నుంచి 35.75 శాతం పెంచుతూ కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది.

లీటర్‌పై రూ.25 పెరుగుదల

వంట నూనెల లీటర్ ప్యాకెట్‌పై రూ.20 నుంచి రూ.25 ధర పెరిగింది. పామాయిల్ లీటర్ ప్యాకెట్ ధర గత నెలలో రూ.95 ఉండగా పది రోజుల క్రితం రూ.వందకు చేరుకుంది. నేడు లీడర్ ధర రూ.125కి చేరుకుంది. సన్‌ఫ్లవర్ ఆయిల్ లీటర్ ప్యాకెట్ ధర గత నెలలో రూ.120 ఉండగా పది రోజుల క్రితం రూ.125కి చేరింది. ప్రస్తుతం సన్ ఫ్లవర్ ఆయిల్ ధర రూ.150కి చేరింది. వేరుశనగ నూనె గత నెలలో రూ.110 ఉండగా 10 రోజుల క్రితం రూ.120 అమ్మారు. ప్రస్తుతం వేరుశనగ నూనె లీటర్ రూ.160కి చేరింది. రైస్ బ్రాన్ లీటర్ ప్యాకెట్ ధర గత నెలలో రూ.110 ఉండగా ప్రస్తుతం లీటర్ రూ.140కి చేరింది. ప్రస్తుత పరిస్థితిని బట్టి చూస్తే ధరలు తగ్గడం కాదు కదా.. నిలకడగా ఉం డే అవకాశాలు కూడా కనిపించడం లేదు. ఎవరికీ అందుబాటులో లేని విధంగా రాకెట్‌లా దూసుకుపోతున్నాయి.

ధరలను నియంత్రించాలి..

నూనె ధరలు విపరీతంగా పెరిగాయి. లీటర్‌పై రూ.25 పెరిగింది. కూరలో నూనె తక్కువగా వాడాల్సి వస్తున్నది. పిండి వంటలు చేసుకోవాలంటే అధికంగా ఖర్చు అవుతుంది. కేంద్ర ప్రభుత్వం ధరలను నియంత్రించాలి.

-గంగనపల్లె వెంకటలక్షుమ్మ, గృహిణి, పుల్లంపేట.

కొసరికొసరి వాడుతున్నాం..

ఏ కూర వండాలన్నా నూనె వేయాల్సిందే. కాస్త తక్కువైనా రుచి లోపిస్తుంది. అలాంటి వంట నూనె ధరలు ఈ స్థాయిలో పెరుగుతాయని ఊహించలేదు. నిత్యావసరాల్లో ముఖ్యమైన నూనె ధరలు ఆకాశానంటుతుండడం సామాన్య కుటుంబాలకు పెనుభారమే. ఆగకుండా ధరలు పెరుగుతుండడంతో కొసరి కొసరి వాడుతున్నాం. పిండి వంటల జోలికే వెళ్లడం లేదు.

- నెల్లేపల్లి శివమ్మ, గృహిణి, పుల్లంపేట.

వ్యాపారం బాగా తగ్గిపోయింది..

వంటనూనె ధరలు ఆకాశాన్నంటుతుండడంతో ప్రజలు వినియోగాన్ని బాగా తగ్గించారు. నెలలో నాలుగు లీటర్లు కొనే వారు రెండు లీటర్లకే పరిమితమవుతున్నారు. ఇంతగా ధరలు ఎందుకు పెరుగుతున్నాయో తెలియడం లేదు. కంపెనీ ప్రతినిధులను అడిగినా చెప్పడం లేదు. ధరల పెరుగుదలతో అన్ని వర్గాల వారు సతమతమవుతున్నారు. ఇప్పట్లో తగ్గే అవకాశాలు కనిపించడం లేదు. పెరిగిన ధరలు నవంబర్ వరకు కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

- పల్లపు జనార్ధన్, వ్యాపారి, పుల్లంపేట.

అంగన్వాడీలపై రాజకీయ వేధింపులు ఆపాలి

- సిడిపిఒ కార్యాలయం వద్ద ధర్నాలో నాయకులు

సిడిపిఒ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న అంగన్వాడీలు

ప్రజాశక్తి - రాయచోటి రూరల్

అంగన్వాడీలపై రాజకీయ వేధింపులు ఆపాలని ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు పి.శ్రీనివాసులు అన్నారు. గురువారం అంగన్వాడీ వర్కర్ జానకిని రాజకీయ వేధింపులతో తొలగించడాన్ని నిరసిస్తూ ప్రాజెక్ట్‌లోని వర్కర్లు రాయచోటిలోని సిడిపిఒ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఉద్యోగ భద్రతకై నినదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ కారణాలతో తొలగించిన అంగన్వాడీ వర్కర్ జానకిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కూటమినేతలు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పి నేడు అధికారంలోకి రాగానే ఉద్యోగులను తొలగిస్తూ జగన్ అడుగుజాడల్లోనే నడుస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఉద్యోగులను మార్చడం సరికాదన్నారు. రాజకీయ కారణాలతో తొలగించిన జానకిని విధులలో కొనసాగించాలని డిమాండ్ చేశారు. 30 సంవత్సరాల నుండి ఎంతో క్రమశిక్షణతో డ్యూటీ చేస్తున్నా కేవలం జానకి భర్త వైసిపి ఏజెంట్‌గా కూర్చున్నాడనే కారణంతో తప్పుడు మెమోలు ఇస్తూ వర్కర్లను బెదిరిస్తున్నారని తెలిపారు. అధికారులతో సరిగా వ్యవహరించందుకు వర్కర్ కడుపు కొట్టడం సరైనది కాదన్నారు. రాజకీయ కారణాలతో తొలగించిన జానకిని బేషరతుగా విధులలోకి చేర్చుకోవాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం సిడిపిఒకు అందించారు. జానకిని విధుల్లోకి తీసుకోకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.రామాంజులు, అంగన్వాడీ సంఘం కార్యదర్శి భాగ్యలక్ష్మి, ఖాజాబీ, విజయమ్మ, అరుణ, సుమలత, రమణమ్మ, రెడ్డెమ్మ, ఉమా, శైలజ, జలజ, అంజలి, పద్మజ, జయమ్మ, శంకరమ్మ, సిఐటియు నాయకులు మాధవయ్య పాల్గొన్నారు.

గిరిజనుల సంక్షేమానికి ప్రాధాన్యతనివ్వాలి

- రాష్ట్ర ఎస్‌టి కమిషన్ సభ్యులు శంకర్ నాయక్

ప్రజాశక్తి-పీలేరు

క్షేత్ర స్థాయిలో గిరిజనుల సంక్షేమం, అభివృద్ధికి అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ఎస్‌టి కమిషన్ సభ్యులు ఒడిత్యా శంకర్ నాయక్ తెలిపారు. రెండు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా గురువారం ఆయన పీలేరు మండలంలో పర్యటిస్తూ స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల్లో దామాషా ప్రకారం అర్హులైన గిరిజనులందరూ లబ్ధి పొందేలా చూడాలన్నారు. నిబంధనల ప్రకారం ప్రతి పథకంలోనూ గిరిజనులకు ఆరు శాతం లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గిరిజన గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. ప్రతి గిరిజన గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని, స్మశాన వాటికలకు స్థలం కేటాయింపు జరగాలని సూచించారు. మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గిరిజనులకు ఉపాధి అవకాశం కల్పించేందుకు కృషి చేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లోని గిరిజనులందరికీ ప్రభుత్వ గృహాలు మంజూరయ్యేలా సంబంధిత శాఖ అధికారులు ప్రయత్నం చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి తేజస్విని, డిటిఒ సూపరింటెండెంట్ సురేష్, తహశీల్దారు భీమేశ్వరరావు, డిప్యూటీ తహశీల్దారు సుబ్రహ్మణ్యం, ఆర్ఐ చాణిక్య, గురుకుల విద్యాసంస్థల ప్రిన్సిపల్ ప్రసాద్ రావు, ఎస్ఐ బాలకృష్ణ, ఎంఇఒ పద్మావతి, ఎంపిడిఒ కార్యాలయం సూపరింటెండెంట్ సతీష్, ఐసిడిఎస్ సిడిపిఒ రాజమ్మ, తలుపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ నాయక్, ఎఒ రమాదేవి, ఉపాధి హామీ ఎపిఒ మహేష్, వెలుగు ఎపిఎం లక్ష్మణ్‌రెడ్డి, ఆర్టీసీ సిఐ సుబ్బమ్మ, ఎడిసి నరసింహారెడ్డి, ఇరిగేషన్ ఎఇ యతిరాజులు, ఆర్డబ్ల్యూఎస్ ఎఇ నాగరాజ నాయక్ పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలి

గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని శంకర్ నాయక్ తెలిపారు. పీలేరు, కోటపల్లిలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలను, స్థానిక మదనపల్లి రోడ్డులోని గిరిజన బాలుర గురుకుల పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ప్రశ్నిస్తూ వారి విద్యా సామర్థ్యాన్ని పరిశీలించారు. స్థానిక మదనపల్లి రోడ్డులోని బాలుర గురుకుల పాఠశాలలో విద్యార్థులకు తెలుగు ఉపాధ్యాయుడు లేని విషయాన్ని గుర్తించి, లాంగ్వేజ్ పండిట్ లేకపోతే విద్యార్థులకు చదువు ఎలా వస్తుందని ప్రశ్నించారు. గిరిజన విద్యార్థులు ఆశ్రమ పాఠశాలలకు కడుపులు నింపుకోవడం కోసం రాలేదని, మంచి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశయంతో ఇక్కడ చేరారని, అందుకు ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తూ పిల్లల అభివృద్ధి, వికాసానికి తోడ్పాటు అంది ఇవ్వాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన విద్యాసంస్థల రికార్డులను, పరిసరాలను, తరగతి గదులను, వంట గదులు, మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ తనిఖీల్లో జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి తేజస్విని, డిటిఒ సూపరింటెండెంట్ సురేష్, పీలేరు మండల తహశీల్దారు భీమేశ్వరరావు, డిప్యూటీ తహశీల్దారు సుబ్రహ్మణ్యం, ఆర్ఐ చాణిక్య, గురుకుల విద్యాసంస్థల ప్రిన్సిపల్ ప్రసాద్ రావు పాల్గొన్నారు.

గిరిజన ఆశ్రమ పాఠశాలలో రికార్డులు పరిశీలిస్తున్న శంకర్ నాయక్

లక్ష్య సాధనలో ప్రణాళికలు రూపొందించాలి : కలెక్టర్

ప్రజాశక్తి - రాయచోటి

వ్యవసాయ అనుబంధ, పరిశ్రమలు, విద్య, వైద్య తదితర రంగాల్లో 15 శాతం వృద్ధిరేటు, స్వర్ణాంధ్రా 2047 లక్ష్య సాధనకు జిల్లా, మండల స్థాయి ప్రణాళికలను రూపొందించాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. గురువారం అమరావతి సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిరబ్ కుమార్ ప్రసాద్ స్వర్ణాంధ్రా- 2047 జిల్లా, మండల స్థాయి ప్రణాళికల రూపకల్పనపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ శ్రీధర్ చామకూరి, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజయ్యారు. విసి అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్రా 2047 లక్ష్య సాధనలో భాగంగా జిల్లా, మండల స్థాయి ప్రణాళికలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. 15 శాతం వృద్ధిరేటు సాధించేలా ఈ ప్రణాళికలు ఉండాలని సూచించారు. వ్యవసాయ అనుబంధ రంగాల్లో, పరిశ్రమలు, మానవ వనరులు, వైద్య విధానం, నైపుణ్య అభివృద్ధి లక్ష్యాలు, సంక్షేమం తదితర శాఖల్లో ఆచరణ సాధ్యం అయ్యే విధంగా, మరింత అభివృద్ధి సాధించే ప్రణాళికలు ఉండాలన్నారు. మన జిల్లాలో అరటి, బొప్పాయి, మామిడి ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, మార్కెటింగ్ అవకాశాలు పెంపొందించడం, తదితర అంశాలతో అభివృద్ధి ఎలా సాధించవచ్చని ఆలోచించి ప్రణాళికలను రూపొందించాలని ఆదేశించారు. 100 రోజులు, వార్షిక, ఐదేళ్ల కాలంతోప్రతి శాఖ ప్రణాళికలను రూపొందించాలన్నారు. ప్రణాళికలను రూపొందించేటపుడు ఆయా శాఖల కార్యక్రమాలు ఆచరణ సాధ్యంగా ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సిఇఒ రమణారెడ్డి, డిపిఒ ధనలక్ష్మి, డ్వామా పీడీ మద్దిలేటి, డిఆర్‌డిఎ పీడీ సత్యనారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్

మాట్లాడుతున్న నరసింహారెడ్డి

స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ తప్పనిసరి : 'మడితాటి'

ప్రజాశక్తి- రాయచోటి

స్కౌట్స్‌తో విద్యార్థులలో క్రమశిక్షణ, ఐక్యత భావం పెంపొందుతుందని ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఎపి మోడల్ స్కూల్‌లతోపాటు అన్ని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్‌ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి కోరారు. గురువారం పట్టణం లోని జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్‌లో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ లీడర్స్‌కు ప్రారంభ కోర్స్‌లో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం యూనిట్ ఏర్పాటు కోసం రిజిస్ట్రేషన్ చేసిన వారు ఈ ఏడాది కూడా రెన్యువల్, రిజిస్ట్రేషన్‌ను తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. బాలురు (స్కౌట్స్), బాలికలు(గైడ్స్)తో కూడిన స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్స్‌లలో బాలురకు ఒక యూనిట్, బాలికలకు మరొక యూనిట్ ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంటే అదనపు యూనిట్లను కూడా ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. ప్రస్తుత బిగినర్స్ కోర్స్ శిక్షణ అనంతరం స్కౌట్ మాస్టర్లకు, గైడ్ కెప్టెన్లకు బేసిక్ శిక్షణను ఇచ్చి వారికి సర్టిఫికెట్స్ ప్రదానం చేస్తారని చెప్పారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్‌లో చేరిన విద్యార్థులకు రెండు సంవత్సరాలు శిక్షణ కార్యక్రమం, క్యాంపులలో భోజన వసతి ఉచితంగా అందిస్తారని పేర్కొన్నారు. ఈ రెండేళ్ల శిక్షణలో త్రితీయసోపానం, రాజ్య పురస్కార్ కోర్స్ ఎగ్జామ్స్ నిర్వహించి ప్రతిభ చూపిన వారికి గవర్నర్‌చే జారీ చేసిన సర్టిఫికెట్స్ ప్రదానం చేస్తారన్నారు. అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ సర్టిఫికెట్ కలవారికి జీవో నెంబర్ 27 ప్రకారం విద్యా, ఉద్యోగ అవకాశాలలో రిజర్వేషన్ సౌకర్యం కలదన్నారు. రాయచోటి ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రేఖ మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ ద్వారా విద్యార్థులలో శారీరక దారుఢ్యంతోపాటు మానసిక వికాసం అలవడుతుందన్నారు. స్కౌట్ విద్యార్థులు క్రమశిక్షణ, దేశభక్తిని పెంపొందించుకుని రోల్ మోడల్ గా ఎదగాలన్నారు. అనంతరం సుండుపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు జయన్న మాట్లాడుతూ ప్రస్తుత డిజిటల్ టెక్నాలజీ కాలంలో విద్యార్థులు చెడు దారి పట్టకుండా ఉండడానికి స్కౌట్స్ అండ్ గైడ్స్ దోహదపడుతుందన్నారు. దీని ద్వారా విద్యార్థులకు చిన్ననాటి నుండే సామాజిక సేవా భావం, నైతిక విలువలు పెంపొందించవచ్చన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ లక్ష్మీకర్, రాయచోటి, రామాపురం, లక్కిరెడ్డిపల్లి, వీరబల్లి, సుండుపల్లి, కలకడ, కెవిపల్లి మండలాల పాఠశాలల నుండి వచ్చిన స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లు పాల్గొన్నారు.

బ్యాంకు పథకాలు సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి- వీరబల్లి

బ్యాంక్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఆంజనేయులు కోరారు. గురువారం షికారుపాలెం పాఠశాలలో నిర్వహించిన తాటిగుంట్లపల్లి గ్రామ సమాఖ్య -1 కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ ప్రధానమంత్రి సురక్షా బీమా, జీవనజ్యోతి బీమా, అటల్ పెన్షన్ యోజన, సుకన్య సంవృద్ధి పథకం, అన్ని రకాల ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలపై స్వల్ప వడ్డీతో రుణాలు బ్యాంకులు ఇస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్వచ్ఛ భారత్ దివాస్ కార్యక్రమాలలో మహిళా సంఘాలు సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత అందరూ పాటించాలన్నారు. ప్రతి కుటుంబమూ తమ ఇంటి పరిసరాల్లో ఒక మొక్క నాటాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. రాయచోటి ఏరియా కో-ఆర్డినెటర్ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ రుణాలతో మంచి జీవనోపాదులు ఏర్పాటు చేసుకోవాలని, బ్యాంకుల ద్వారా జీవనోపాధికి వ్యక్తిగత రుణాలు అందజేస్తారన్నారు. కార్యక్రమంలో ఎపిఎం ఖాదర్‌వలి, మండల బ్యాంక్ పథకాల కో-ఆర్డినేటర్ చంద్ర, సిసి కృష్ణయ్య, విఎఒ కత్తి. బాబు, సమాఖ్య కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

నేడు బి.కొత్తకోట మండల సమావేశం

ప్రజాశక్తి - బి.కొత్తకోట

మండల సాధారణ సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ శంకరయ్య పేర్కొన్నారు. మండలంలో జరుగుతున్న వివిధ రకాల అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు తీరుపై ఈ సమావేశంలో చర్చించనున్నారన్నారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు తమ శాఖలకు సంబంధించి ప్రగతి నివేదికలను సిద్ధం చేసుకొని రావాలన్నారు. సమావేశానికి మండలంలోని ఎంపిపి, జడ్‌పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్‌లు, అధికారులు హాజరుకావాలన్నారు.

నేడు సీతారాం ఏచూరి సంతాపసభ

ప్రజా శక్తి రాయచోటి

సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాప సభ శుక్రవారం నిర్వహించనున్నట్లు జిల్లా కార్యదర్శి పి. శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. సిపిఎం అన్నమయ్య జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్‌టిసి బస్టాండ్ వద్దనున్న ఎన్‌జిఒ హోంలో ఉదయం 10 గంటలకు సభ ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. సభలో పార్టీ రాష్ట్ర, వామపక్ష పార్టీలు నాయకులు, ఇతర రాజకీయ పార్టీల ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, ప్రజారంగాల నాయకులు పాల్గొని నివాళులర్పించనున్నారన్నారు.

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి-రామాపురం

మహిళలు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు రక్తహీనత బారిన పడకుండా మంచి పోషిక ఆహారం తీసుకోవాలని లక్కిరెడ్డిపల్లి సిడిపిఒ పద్మావతి అన్నారు. మండలంలోని గువ్వలచెరువు సెక్టార్‌లోని గోపగుడిపల్లి అంగన్వాడీ కేంద్రంలో గురువారం పౌష్టికాహార ఆహార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మహిళలు, బాలింతలకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్క మహిళా ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు, స్వచ్ఛభారత్ కింద మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గువ్వల చెరువు సెక్టార్ సూపర్‌వైజర్ జి. హుస్సేనమ్మ. పద్మజారాణి. ఎఎన్ఎం. ఆశా వర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు, మహిళలు, చిన్నారులు, బాలింతలు పాల్గొన్నారు.

పౌష్టికాహారం గురించి మహిళలకు వివరిస్తున్న పద్మావతి

సిబ్బందితో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ మేఘస్వరూప్

రెవెన్యూ రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలి

- సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

మండలంలోని రెవెన్యూ కార్యాలయాన్ని మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ గురువారం మధ్యాహ్నం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా తహశీల్దార్, సర్వేయర్లు, వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. తహశీల్దార్ ధనుంజయులు నుంచి రెవెన్యూ రికార్డుల నిర్వహణపై, ప్రజల సమస్యల పరిష్కారంకు తీసుకుంటున్న చర్యలను తెలుసుకున్నారు. ఫ్రీ హోల్డ్ భూములకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. రెవెన్యూ సమస్యలపై ప్రజలనుంచి అందిన ఫిర్యాదులపై ఆరా తీశారు. రెవెన్యూ రికార్డుల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రజలు వివిధ సమస్యలతో కార్యాలయానికి వస్తుంటారని వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి తగిన న్యాయం చేయాలన్నారు. రెవెన్యూ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. తహశీల్దార్ కార్యాలయానికి నిత్యం ప్రజలు వస్తున్నడం వలన వారికి కావలసిన తాగునీరు అందుబాటులో ఉండాలన్నారు. రాత్రి వేళల్లో విధులు నిర్వర్తించే సిబ్బంది అలసత్వం వహించకుండా ప్రభుత్వంగా ఉండాలని సూచించారు.

250 కుటుంబాలకు నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

భారీ వర్షాల కారణంగా సంభవించిన వరదలతో సర్వం కోల్పోయిన వరద బాధితులకు ధాత్రి పౌండేషన్, షిర్డ్స్ స్వచ్ఛంధ సంస్థలు బాసటగా నిలిచాయి. విజయవాడ నగరం సమీపంలోని ఒగిరాలలో గురువారం ఫ్లడ్ రిలీఫ్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు. 250 కుటుంబాలకు రూ.2,500 విలువ చేసి నిత్యావసర సరుకుల కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ధాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ స్వాతి, చక్రపాణి మాట్లాడుతూ వరదల కారణంగా విజయవాడ నగరంతోపాటు చాలా గ్రామాలు జలదిగ్భంధంలో చిక్కుకున్నాయన్నారు. ఆ ప్రాంతవాసులు సర్వం కోల్పోవడం బాధాకరమన్నారు. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో దేశవ్యాప్తంగా ప్రముఖులు, సంస్థలు, సెలబ్రెటీలు వరద బాధితులను ఆదుకోవడానికి పెద్ద ఎత్తున విరాళాలు ప్రకటించడం హర్షణీయమన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలంతా మానవతా దృక్పథంతో ఆలోచించి వరద బాధితులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. తమ సంస్థలు సమాజ హితం కోసం ఎల్లప్పుడు ముందు ఉంటాయని స్పష్టం చేశారు.

వరద బాధితులకు సరుకులు పంపిణీ చేస్తున్న దాతలు

అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి : కాంగ్రెస్

కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

ప్రజాశక్తి - రాయచోటిరూరల్

కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు, పార్లమెంట్ సభ్యుడు రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి, శివసేన పార్టీలు తమ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని అన్నమయ్య డిసిసి చీఫ్ సెక్రటరీ అమీర్ డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీపై బిజెపి మిత్రపక్షమైన శివసేన పార్టీ షిండే వర్గానికి చెందిన సంజయ్, గైక్వాడ్, ఇతర బిజెపి నేతలు చేసిన దిగజారుడు వ్యాఖ్యాలను ఖండిస్తూ పిసిసి అధ్యక్షురాలు షర్మిల ఆదేశాల మేరకు, డిసిసి అధ్యక్షులు గాజుల భాస్కర్ ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో ఉన్న గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా అమీర్ మాట్లాడుతూ పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మోడీ, అమిత్‌షాలు ఏమీ పట్టించుకోకపోవడం కడు శోచనీయమన్నారు. బిజెపి దాని మిత్రపక్షాల తాటాకు చప్పుళ్ళతో రాహుల్ గాంధీ అదరడు, బెదరడు అన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఎస్‌పికి ఫిర్యాదు చేశారు.

పాఠశాలను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్

కస్తూర్బా పాఠశాలలో సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

మండలంలో ముష్టూరు వద్ద ఉన్న కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో మదనపల్లె సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా కెజిబివి పాఠశాలలో భోజనానికి ఉపయోగించే కూరగాయలు, వంట సామగ్రిని, భోజనశాలను, పాఠశాల ఆవరణాన్ని, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లను, పలు రికార్డులను పరిశీలించారు. పాఠశాల నిర్వహణపై సంతృప్తిని వ్యక్తం చేశారన్నారు. కెజిబివి పాఠశాలకు ప్రహరీ గోడ లేనందున, ప్రహరీ గోడ నిర్మాణానికి సంబందించిన అధికారితో నివేదికను సిద్ధం చేయించి అందించాలని ప్రిన్సిపల్ మునివెంకటమ్మకు సూచించారు. తరగతి గదులను పరిశీలించి విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తుకు అవసరమైన విలువలను వివరించారు. విద్యార్థులకు అందించే భోజనాన్ని భోంచేసి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ముని వెంకటమ్మ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజేతలను అభినందిస్తున్న కరస్పాండెంట్ గురుప్రసాద్

2కె రన్ పోటీల్లో 'జ్ఞానాంబిక' విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి-మదనపల్లి.

స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మదనపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 2కె రన్ పోటీల్లో స్థానిక జ్ఞానాంబికా డిగ్రీ కళాశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారని కరస్పాండెంట్ డాక్టర్ రాటకొండ గురుప్రసాద్ తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి చిప్పిలి డెయిరీ వరకు నిర్వహించిన బాల, బాలికల 2కె రన్‌లో వివిధ కళాశా లలకు చెందిన 100 మంది విద్యార్థులు పాల్గొనగా, ఈ పోటీలో జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలకు చెందిన బి.కీర్తన ప్రథమ స్థానంలో, కె.గాయత్రి ద్వితీయ స్థానంలో, సుష్మిత తృతీయ స్థానంలో నిలిచారని తెలిపారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను ప్రిన్సిపల్ రమాదేవి, పీడీలు శరత్ నాయక్, జగదీష్ అభినందించారు.

బాధితులను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న సబ్ కలెక్టర్ నదియాదేవి

వరద బాధితులకు న్యాయం చేస్తాం

ప్రజాశక్తి - నందలూరు

అన్నమయ్య డ్యామ్ తెగి వచ్చిన వరదల్లో నష్టపోయిన బాధితులకు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తామని సబ్ కలెక్టర్ వైకోమ్ నదియాదేవి తెలిపారు. గురువారం మండలంలోని పాటూరు సచివాలయం, అరవ పల్లె షాది ఖానా, లేబాక సచివాలయంలో బాధితుల నుంచి తహశీల్దార్ అమర్నాథ్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా వరద బాధితులు ఆస్తి, పశు నష్టం వాటిల్లిందని ఇంతవరకు నష్టపరిహారం అందలేదని అర్జీలను అంద జేశారు. బాధితులకు న్యాయం చేస్తామని తెలిపారు. బాధితుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సౌభాగ్యమ్మ, సర్పంచ్‌లు అక్కిరెడ్డి మోహన్‌రెడ్డి, ఆర్ఐ సుశీల్ కుమార్, అధికారులు, ప్రజలు, పాల్గొన్నారు.

పాము కాటుతో మహిళ మృతి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పాము కాటుతో మహిళా రైతు మృత్యువాత పడ్డ విషాదకర సంఘటన మదనపల్లె మండలంలో గురువారం జరిగింది. ఏడాది క్రితం కుమారుడు నీట మునిగి కన్ను మూశాడు. ఆ ఇంట తీవ్ర విషాదాన్ని నింపింది. ఘటనపై మృతురాలి కుటుంబీకులు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని దుబ్బిగానిపల్లె పంచాయతీ, గొల్లపల్లికి చెందిన శ్రీనివాసులు భార్య రమాదేవి (40), వ్యవసాయ బోరు వద్ద పొలం పనులు చేస్తుండగా పాము కాటేసింది. విషయం తెలుసుకున్న కుటుంబీకులు బాదితురాలిని 108లో మదనపల్లె సర్వ జన బోధనాస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందింది. ఏడాది క్రితమే కొడుకు చనిపోవడంతో ఆ కుటుంబం ఇంకా కోలుకోలేదు. కొడుకును పోగొట్టుకున్న బాధలో ఉండగానే ఇప్పుడు అదే ఇంట్లో మరొకరు మృతి చెందడం జీర్ణించుకోలేకపోతున్నారు. రమాదేవి మరణవార్తతో గొల్లపల్లిలో విషాదఛాయలు అలుముకున్నాయి. తాలూకా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అన్నదానం అభినందనీయం : ఎంపీ

ప్రజాశక్తి -కడప

అన్నదానం అభినందనీయమని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్, బాషా నగర మేయర్ సురేష్ బాబు అన్నారు. మహమ్మద్ ప్రవక్త జయంతి సందర్భంగా గురువారం నగరంలోని 30వ డివిజన్ ఎన్టీఆర్ సర్కిల్ సమీపంలో ఎన్ఆర్ఐ ఆన్సర్ ఆధ్వర్యంలో బార్మీ అన్నదాన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వారు హాజరై అన్నదాన కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ సేవయే మాధవ సేవ అని పేదలకు ధనవంతులు తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందించినప్పుడే, వారిని ఆదుకున్న వారవుతారని చెప్పా రు. అన్ని దానాల్లో కెల్లా అన్నదానం ఎంతో గొప్పదని చెప్పారు. పేదల ఆకలి తీర్చడం ఎంతో గొప్పది అన్నారు. మహమ్మద్ ప్రవక్తను ఆదర్శంగా తీసుకొని సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE :: PILER

O.S. No. 23 Of 2022

Dandu Lalithamma & another.

...Petitioner

Vs

Dandu Madhusudhana Reddy & another.

...Respondent

SUMMONS TO DEFENDANTS

To

1). Dandu Madhusudana Reddy S/o Late Rama Konda Reddy,

2). Dandu Janardhana Reddy S/o Late Rama Konda Reddy, R/at Gudarevupalle Village, Piler Mandal, Annamayya District.

Where as the above named plaintiff filed the above suit for partition and the same is hereby posted to 27.09.2024 for your appearance. Hence, you are hereby noticed to attend either personally or through a pleader and represent your case, else the matter will be decided as ex-parte.

//By Order of the Honorable Court//

A. NARASIMHA REDDY

Advocate for Petitioner

మండుటెండలతో జనం ఉక్కిరిబిక్కిరి

- పెరిగిన విద్యుత్ వాడకం
- 40 డిగ్రీలకుపైగా నమోదైన ఉష్ణోగ్రతలు
- అవస్థలు పడుతున్న వృద్ధులు, చంటి పిల్లలు

ప్రజాశక్తి- పుల్లంపేట

భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఉదయం 9 గంటల నుంచే నిప్పులకొలిమిలా మారుతోంది. ప్రజలు వేడితో అల్లాడిపోతున్నారు. నిన్న, మొన్నటి వరకు 38 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ఉండగా..నాలుగు రోజులుగా 40 డిగ్రీలు దాటిపోతోంది. సాయంత్రం ఐదు గంటల వరకు భానుడు చల్లారటం లేదు. ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో అత్యవసరాలు మినహా ప్రజలు ఇళ్ల వద్దనే ఉండే పరిస్థితి కనిపిస్తుంది. ప్రస్తుతం ఎండాకాలం వచ్చినట్లు ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో సాధారణంగా జనం ఎళ్ళ నుంచి బయటికి రావాలంటే హడలిపోతున్నారు. ఇలాంటి తరుణంలో ఏదైనా లాంగ్ టూర్ వెకేషన్ ప్లాన్ చేసేవారు ఆరోగ్యం సూత్రాలు పాటించటం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. వడదెబ్బ నివారణ జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు. వ్యాపారస్తులు సైతం మధ్యాహ్నం వేళలో దుకాణాలు మూసివేస్తూ చెల్లబడ్డాక తిరిగి వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో బయటికి వచ్చేవాళ్లు ఉదయం లేక సాయంత్రం వేళలో మాత్రమే బయటకు వస్తున్నారు. వృద్ధులు, చంటి పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి అవసరమని వైద్యులు చెబుతున్నారు. ఎండల తీవ్రతతో శీతల పానియాల వైపు పరుగులు తీస్తున్నారు.

నిర్మానుష్యంగా ఉన్న రెడ్డిపల్లె వద్ద కడప-చెన్నయ్ రహదారి

'విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు'

కేక్ కట్ చేస్తున్న లక్ష్మీప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి- రాయచోటి

చంద్రబాబు ఆలోచన ఆచరణ భావితరాల భవిష్యత్తును ఆలోచించుకొని విజన్ లాంటి నాయకుడు చంద్రబాబు నాయుడని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సోదరుడు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి పేర్కొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వచ్చి వందరోజులు పూర్తయిన సందర్భంగా గురువారం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి కార్యకర్తలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఏ సమయంలో వచ్చినా వారికి అందుబాటులో ఉంటూ కష్టాలు తీసురుస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. వైసిపి హయాంలో పాలనలో ప్రజలు విసిగిపోయారని, ఇప్పుడు ప్రశాంతంగా ఉన్నారని, ఎక్కడ కూడా కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కచ్చ పూరిత చర్యలు లేవని తెలిపారు. ఒకటవ తేదీనే ఉద్యోగస్తులకు జీతాలు ఎలా అందుతున్నాయో అలాగే పింఛను రూ.4 వేల అందరికీ అందుతున్నాయని చెప్పారు. అన్న క్యాంటీన్లు కూడా రాష్ట్రమంతా తెరిచారని, పేదలు, బడుగు వర్గాల వారు రూ.5లకే కడుపు నిండా అన్నం తింటున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ విష్ణువర్ధన్ రెడ్డి, గవర్నర్ ఫంక్షన్ ప్యాలెస్ జాఫర్ అలీ, టిడిపి నాయకులు బసిరెడ్డి, శివారెడ్డి, రవి, జయరాం, చిన్న కృష్ణారెడ్డి, మైనుద్దీన్, రఫీ, అత్తర్, జావీద్,మురళి, అమీర్‌బాష, తాజ్, సాంబ శివారెడ్డి, అశోక్ పాల్గొన్నారు. **రాజంపేట అర్బన్ :** టిడిపి అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో వంద రోజుల పాలన దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన రాజంపేట టిడిపి నేతల్లో ఉప్పొంగిన ఉత్సాహం ఉరకలేసింది. గురువారం రాజంపేట పట్టణంలో నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథిగా రాజంపేట టిడిపి నాయకులు సుగవాసి బాలసుబ్రమణ్యం హాజరయ్యారు. ముందుగా టిడిపి నాయకులకు సుగవాసికి జూనియర్ కళాశాల వద్ద బాణసంచా పేల్చుతూ ఘన స్వాగతం పలికారు. అనంతరం కార్యాలయం వద్దకు చేరుకొని పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. 100 రోజుల పాలనకు గుర్తుగా భారీ కేక్ కట్ చేసి ఆనందోత్సహాల మధ్య పార్టీ ఐక్యతను చాటుకున్నారు. కార్యక్రమంలో భాగంగానే నియోజకవర్గంలోని టిడిపి నాయకులు టిడిపి నేతలు భారీ సంఖ్యలో పాల్గొని సుగవాసికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం వ్యవస్థలను నిర్వీర్యం చేస్తే అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించే నాయకుడే చంద్రబాబు అన్నారు. ఆయన నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాలలో ముందుకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో గీతాంజలి విద్యాసంస్థలు అధినేత ఎస్.వి. రమణ, డాక్టర్ సుధాకర్, నాగినేని నాగేశ్వరరావు నాయుడు, మండల అధ్యక్షుడు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు, రవి నాయుడు, నరసింహ పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవంలో టిడిపిలో భగ్గుమన్న విభేదాలు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాజకీయాలనే శాసించే రాజంపేటలో ఒక్కసారిగా విభేదాలు తారాస్థాయికి చేరి పార్టీ ప్రతిష్టత గంగలో కలిసిపోయిందని చెప్పడంలో సందేహం లేదు. ఇందుకు నిదర్శనమే గురువారం రాజంపేట పట్టణ కేంద్రంలోని ఆర్అండ్‌బి బంగ్లా వద్ద ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవంలో టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్‌రాజు అనుచరులు, అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం అనుచరుల మధ్య తీవ్రస్థాయిలో వాగ్వివాదం చోటుచేసుకుంది. ముందుగా అన్న క్యాంటీన్ వద్దకు సుగవాసి బాలసుబ్రమణ్యం తన అనుచరులతో హాజరయ్యారు. మరి కొంతసేపటికి పార్లమెంట్ అధ్యక్షులు జగన్మోహన్‌రాజు కూడా తన అనుచరులతో హాజరయ్యారు. తొలుత అన్న క్యాంటీన్‌ను సుగవాసి బాలసుబ్రమణ్యం రిబ్బన్ కట్ చేసి ముందుకు వెళుతుండగా ఒక్కసారిగా వెనక నుండి చమర్తి జగన్మోహన్‌రాజు అనుచరులు ముందుకు తోసుకుంటూ వెళ్లడంతో ఒకరిపై ఒకరు పడడంతో వాగ్వివాదం మొదలైంది. రిబ్బన్ కట్ చేసేందుకు వినియోగించే కత్తెర జగన్‌మోహన్‌రాజు చేతి నుంచి సుగవాసి లాక్కునేందుకు ప్రయత్నించడం కూడా గొడవకు కారణమైంది. ఈ ఘటనలో బాలసుబ్రమణ్యం చేతికి గాయమైంది. సుమారు గంటపాటు రెండు గ్రూపుల మధ్య తీవ్ర మాటల యుద్ధం జరిగింది. ఈ సంఘటనలో రెండు గ్రూపుల వారు పోటాపోటీగా దేనికైనా సిద్ధం అన్నట్లుగా వ్యవహరించారు. పట్టణ సిఐ ఎల్లంరాజు, ఎస్ఐ లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి ఇరు గ్రూపుల వారిని బయటకు పంపించే ప్రయత్నం చేశారు. ఎంతో ఉత్సాహంగా అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవానికి వచ్చిన పట్టణ ప్రజలు కొంతసేపు భయాందోళనకు గురయ్యారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లను పునఃప్రారంభిస్తున్నారు. రాజంపేటలో జరిగిన ఈ సంఘటనపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రానున్న రోజుల్లో ఇలాంటి సంఘటనలు జరగకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకోవాలని టిడిపి నాయకులు కోరుతున్నారు.

అన్న క్యాంటీన్ వద్ద గుమిగూడిన తెలుగు తమ్ముళ్లు

ఆరోగ్యమే మహాభాగ్యం : ప్రిన్సిపల్

ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

ప్రజాశక్తి- వీరబల్లి

స్వచ్ఛత, పచ్చదనం, పరిశుభ్రత వల్ల ప్రజల ఆరోగ్యం మెరుగు పడుతుందని జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అజంతుల్లా అన్నారు. గురు వారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, ఎన్ఎస్ఎస్ యూనిట్ 2, ఆధ్వర్యంలో కళాశాల వద్ద నుంచి బస్టాండ్ వరకు ప్లకార్డులు చేతబట్టి నినాదాలు చేసుకుంటూ అక్కడ వెళ్లి మానవహారంగా ఏర్పడి ప్రతి ఒక్కరూ పరిస రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రోగ్రాం ఆఫీసర్ రఘురామయ్య మాట్లాడుతూ కళాశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే విద్యార్థుల ఆరోగ్యం కాపాడుకోవచ్చని తెలియజేశారు. అందుకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రోగ్రాం టు ఆఫీసర్ భాస్కర్ మాట్లాడుతూ ఇంటి చుట్టుపక్కల నీటిని నిల్వ లేకుండా చూడాలన్నారు. చెత్తను, మురుగు నీటిని, తీసేయాలన్నారు. పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకో వాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు శ్యామసుందర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, చంద్రశేఖర్, వేణుగోపాల్, ఎఎస్ఐ వెంకటేశ్వర్లు, సురేంద్రరెడ్డి, విద్యా ర్థులు పాల్గొన్నారు.**గాలివీడు :** స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని మండల ప్రత్యేక అధికారి వెంకటరెడ్డి పేర్కొన్నారు ఎంపిడిఒ కార్యాలయం వెలుపల సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 17 నుంచి అక్టోబర్ రెండో తేదీ వరకు రోజూ ఏదో ఒక కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీనివాసులు, ఇఒపిఆర్‌డి శేఖర్ నాయక్, ఎపిఒ, ఉపాధి, ఎంపిడిఒ సిబ్బంది పాల్గొన్నారు. **రామాపురం :** స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్ద గురువారం మండల అధికారి టీం స్వచ్ఛ మండలం కోసం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ సూర్యనారాయణరెడ్డి, తహశీల్దార్ రామాంజులు మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ స్వాతంత్ర్యంతో పాటు అభివృద్ధి, స్వచ్ఛమైనమైన దేశం కోసం ఆకాంక్షించారని తెలిపారు. మహాత్మా గాంధీ ఆశయ సాధనలో మన వంతుగా మన ఇంటిని మన పరిసరాలు మన వీధిని మన గ్రామాన్ని మన మండలాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం కోసం ప్రతిజ్ఞ బూనుదామని అన్నారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి ఉషారాణి, ఎంఇఒ రామకృష్ణుడు, పెంచలయ్య, వెలుగు ఎపిఎం దేవయాని ఆర్ఐ రవికుమార్, విఆర్ఒ పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** స్వచ్ఛ భారత్ -2024, స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా పిటిఎం మండలంలోని 20 గ్రామ పంచాయతీలలో ప్రభుత్వ ఆదేశానుసారం నీటి నాణ్యతా నిర్వహణ పరీక్షలను ఇంజినీరింగ్ అసిస్టెంట్స్, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది నిర్వహించారు. అన్ని గ్రామాలలో వాటర్ టెస్టింగ్ జరుగుతుందని, ప్రజలకు సురక్షితమైన త్రాగునీటి సరఫరా అందించడమే ప్రభుత్వ ధ్యేయమని పిటిఎం ఎంపిడిఒ బాలాజీ, మండల ఆర్డబ్ల్యుఎస్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హరి తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ సచివాలయ సిబ్బంది,పంచాయతీ కార్యదర్శులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు. అందరు ప్రజా ప్రతినిధులు, అధికారులు సిబ్బంది విద్యార్థులు ఉపాధ్యాయులు స్వభావ్ స్వచ్ఛత, సంస్కార్ స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. **కలకడ:** సంపూర్ణ స్వచ్ఛత మనందరి బాధ్యతని ఎంపిడిఒ పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలో మండలంలోని సచివాలయాలలో సర్పంచ్‌చే సంపూర్ణ స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పై మక్కువ కలిగినట్లే సంపూర్ణ స్వచ్ఛతపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల జూనియర్ కళాశాల, ఎంపిడిఒ కార్యాలయం, అన్ని ప్రభుత్వ పాఠశాలలలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులకు పరిశుభ్రత స్వచ్ఛత పట్ల అవగాహన కల్పించి అనంతరం ర్యాలీ నిర్వహించి సంపూర్ణ స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి : ఇఒపిఆర్‌డి

ప్రజాశక్తి - పుల్లంపేట

మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలకు సంబంధించిన గ్రీన్ అంబాసిడర్లకు గురువారం మండల కేంద్రంలోని గ్రామ సచివాలయంలో ఇఒపిఆర్‌డి పెంచలయ్య ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెంచలయ్య మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని, చెత్తాచెదారం లేకుండా చూడాలని గ్రీన్ అంబాసిడర్లు ముందుండాలని ఆదేశించారు. గ్రామాల్లో సేకరించిన తడి పొడి చెత్తలను కేంద్రాలకు తరలించాలని తెలియజేశారు. వేరు చేసిన చెత్తల ద్వారా వచ్చే దోమల వ్యాప్తిని అరికట్టేందుకు పలు సూచనలు, జాగ్రత్తలను సూచించారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ అనిల్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

వాహనదారులతో మాట్లాడుతున్న సిఐ రెడ్డిశేఖర్‌రెడ్డి

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి : సిఐ

ప్రజాశక్తి-కలికిరి

వాహనదారుల రోడ్డు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సిఐ రెడ్డి శేఖర్‌రెడ్డి సూచించారు. గురువారం పోలీస్ స్టేషన్ వద్ద ఆటో డ్రైవర్లకు రోడ్డు నియమనిబంధనలుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు, ఆటో డ్రైవర్లు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, రోడ్డు భద్రత పట్ల అవగాహన కలిగి ఉండా లని, మైనర్లు వాహనాలు తోలరాదని, రోడ్లపై అధిక స్పీడ్ తో వాహనాలు నడప రాదని, రోడ్డు భద్రత నిబంధనలను విస్మరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

విదేశీ విద్యావకాశాలపై అవగాహన

ప్రజాశక్తి-మదనపల్లి

కురబలకోట మండలంలోని అంగళ్లు వద్ద గలగోల్డెన్ వ్యాలీ ఇంటిగ్రేటెడ్ క్యాంపస్‌లో అతిథి ఉపన్యాసం నిర్వహించినట్లు చైర్మన్ ఎన్.వి.రమణారెడ్డి తెలిపారు. విదేశీ విద్యావకాశాలుపై అవగాహన కార్యక్రమం, ఓవర్సీస్ అధినేత జి.నానాజీ గారు, హరేష్ మరియు మురళీ, విద్యార్థులనుద్దేశించి విదేశాల్లో విద్యను అభ్యసించే మార్గాన్ని గురించి, విద్యా ర్థులు ఎలా ఎదుగుతారు. విదేశాల్లో విద్య యొక్క మార్గం గురించి, ఎంఐటి, స్టాండ్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయాల వంటి అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాల నుండి గ్రాడ్యుయేషన్ పొందిన తర్వాత విద్యార్థులు కెరీర్‌ను ఎలా నిర్మించు కోవాలనే దాని గురించి విద్యార్థులను ఉద్దేశించి, ఈ అతిథి ఉపన్యాస సెషన్‌లో వారు ఐఇఎల్ఎస్, జిఆర్ఇ, జిమ్యాట్ కోసం ఎలా సిద్ధం చేయాలనే దానిపై ఉద్భాటించారు. విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించడానికి విద్యార్థులకు ప్రభుత్వ ప్రభుత్వ సహాయకుల గురించి మాట్లాడారు. కార్యక్రమంలో గోల్డెన్ వ్యాలీ ఇంటిగ్రేటెడ్ క్యాంపస్ ఇంచార్జి ప్రిన్సిపల్ మధుసూదన్, నాయక్, మోడల్ స్కూల్ డైరెక్టర్ రావు, గోల్డెన్ వ్యాలీ ఇంటిగ్రేటెడ్ క్యాంపస్ డైరెక్టర్ రవీంద్ర నాయక్ పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

ప్రజాశక్తి - గాలివీడు

నూలివీడు- గాలివీడు ప్రధాన రహదారి పశువులవాండ్లపల్లి వద్ద గురువారం ఉదయం అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకున్నామని ఎస్ఐ పి. రామకృష్ణ పేర్కొన్నారు. ట్రాక్టర్‌కు అనుమతి లేని కారణంగా సీజ్ చేసి బొకే రవీంద్రనాయక్ అనే వ్యక్తిని అదుపులో తీసుకున్నామని తెలిపారు.

'బోయకొండ' చైర్మన్ పదవి గంగరాజుకు ఇవ్వాలి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ఉమ్మడి చిత్తూరు జిల్లా, చౌడేపల్లి మండలంలోని ప్రముఖ శక్తి క్షేత్రమైన బోయకొండ గంగమ్మ దేవస్థానం చైర్మన్ పదవిని గంపల గంగరాజుకు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా గురువారం ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం రాష్ట్రకోర్ కమిటీ సభ్యులు నాగినేని గోవిందు, అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మనపల్లి లక్ష్మన్న, జిల్లా కార్యదర్శి చెన్నమ్ వెంకటరమణ మదనపల్లెలో మాట్లాడుతూ వాల్మీకి బోయల అభివృద్ధి కోసం, ఎస్టీ పునరుద్ధరణ కోసం నిరంతరం నిస్వా ర్థంగా కృషి చేస్తున్న వ్యక్తి గంపల గంగరాజు అని పేర్కొన్నారు. కాగతి మాజీ సర్పంచ్‌గా, ఎన్నో ఏళ్లుగా బోయకొండ అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులుగా సేవలందిస్తూ గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు వున్న వాల్మీకి బోయలను బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలను కలుపుకొని సేవలు అందిస్తు న్నారని గుర్తు చేశారు. బోయకొండ ఆలయ చైర్మన్ పదవికి గంపల గంగరాజు అన్నివిధాలుగా అర్హుడని వెల్లడించారు. ఇది వరకు పుంగనూరు నుండి బోయకొండ గంగమ్మ దేవస్థానం వరకు పాదయాత్ర చెయ్యడం జరిగిందని గుర్తు చేశారు. బోయల ఆరాధ్య దైవమైన బోయకొండ గంగమ్మ ఆలయ చైర్మన్ పదవిని గంపల గంగ రాజుకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వాల్మీకి బోయలంతా ఏకమై చైర్మన్ పదవిని గంపల గంగరాజుకే వచ్చే వరకు పోరాడుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కొళ్ళబైలు గ్రామ గౌరవ అధ్యక్షులు కొత్తూరు చిన్న రెడ్డెప్ప, గ్రామ అధ్యక్షులు మేకల లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.

సెమిస్టర్ పరీక్ష ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్‌ఆర్ట్స్ విశ్వవిద్యాలయంలో స్కూల్ ఆఫ్ ప్లానింగ్ సంబంధించిన ఆర్కిటెక్చర్ రెండవ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫలితాలను విశ్వవిద్యాలయ ఇన్‌ఛార్జి విసి ఆచార్య జి.విశ్వనాథ కుమార్, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ఎన్. రాజేష్ కుమార్ రెడ్డి గురువారం విశ్వవిద్యాలయంలో పరీక్ష విభాగంతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ ఆర్కిటెక్చర్ 2వ సెమిస్టర్‌లో 90శాతం మంది ఉత్తీర్ణులైనట్టు తెలిపారు. పరీక్ష ఫలితాలను కళాశాల వెబ్ సైట్‌లో పొందుపరిచామన్నారు. అతి తక్కువ సమయంలోనే పరీక్ష ఫలితాలను విడుదల చేసేందుకు కృషి చేసిన పరీక్ష విభాగం ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ అభినందించారు. కార్యక్రమంలో అదనపు పరీక్షా నియంత్రణ అధికారి డాక్టర్ ఫణీంద్ర రెడ్డి, ఉదయ ప్రకాష్ రెడ్డి, లక్ష్మీ ప్రవళిక పాల్గొన్నారు.

ప్రణాళికతో చదివితే మంచి అవకాశాలు

ప్రజాశక్తి - కడప అర్బన్ : ప్రపంచ స్థాయిలో మెరవాలంటే ప్రణాళిక బద్ధంగా చదవాలని యోగి వేమన విశ్వవిద్యాలయం విసి ఆచార్య కె.కృష్ణారెడ్డి అన్నారు. 'యుఎస్ఎ, కెనడా యు.కె, ఆస్ట్రేలియా దేశాలలో ఉన్నత చదువులు, ప్లేస్‌మెంట్ అవ కాశాల'పై అవగాహన కార్యక్రమం గురువారం వైవీయూలోని సెనేట్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సమాజం మీకోసం ఎదురు చూస్తోందని విద్యార్థి దశలో సంపూర్ణ జ్ఞానాన్ని సమపార్జించుకోవాలన్నారు. ఆంగ్లంలో సంభాషించే వారిని, చదువుతున్న కోర్సులో మార్కుల పరంగా ప్రతిభ చూపిన వారికి, విదేశాల్లో విద్య, ఉద్యోగ అవకాశాలుంటాయన్నారు. చికాగో ఆర్‌డిఎల్ టెక్నాలజీ సిఇఒ వ్యవసా పకులు కె.రామారావు మాట్లాడుతూ డిగ్రీ చదువుతున్న విద్యార్థులపై చదువులకు, పీజీ విద్యార్థుల పరిశోధనలకు, ఉద్యోగ అవకాశాల కోసం విదే శాలకు వెళ్లాలనుకునే వారికి ఆర్డీఎల్ టెక్నాలజీ సంస్థ ఉచితంగా సహాయపడుతుందన్నారు.

గొర్రెల పెంపకంపై శిక్షణ

ప్రజాశక్తి - చింతకొమ్మదిన్నె : ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రంలో శాస్త్రీయ పద్ధతిలో గొర్రెలు, మేకల పెంపకంపై గురువారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కెవికె సమన్వయకర్త వీరయ్య మాట్లాడుతూ వ్యవసాయంతోపాటు గొర్రెలు, మేకల పెంపకంపై గ్రామీణ యువకులు దృష్టి సారించి, పశు విజ్ఞాన శాఖ వారి సలహాలు సూచనలు పాటించాలన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందాలని ఆయన ఆకాంక్షించారు, అనంతరం కెవికె పశు, విజ్ఞాన శాస్త్రవేత్త సురేష్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ మేకలు, గొర్రెలు పెంపకంతో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషక యాజమాన్యంలో మెలకువలు, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వివిధ పథకాల గురించి రైతులకు వివరించారు, ఇక్కడ శిక్షణ పొంది క్షేత్రస్థాయిలో వాటిని అమలు చేయాలని సూచించారు, అనంతరం ప్రదర్శనశాలలో వివిధ రకాలైన మేకలు, గొర్రెలను చూపించి వాటి ప్రాముఖ్యత గురించి తెలియజేశారు.

ప్రశాంతంగా ఉద్యోగుల బదిలీ కౌన్సెలింగ్

ప్రజాశక్తి-కడప అర్బన్ : మున్సిపల్ కమిషనర్ వై. ఓ. నందన్ ఆధ్వర్యంలో కడప జిల్లా అర్బన్ సచివాలయాల ఉద్యోగుల బదిలీల కౌన్సెలింగ్ కార్యక్రమం గురువారం కడప నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో ప్రశాంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరస్పర, ఖాళీల బదిలీల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు కడప అర్బన్ కమిషనర్లు హాజరై సచివాలయ హోదాల ప్రకారం కౌన్సెలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. నగరపాలక సిబ్బంది సహాయంతో వెరిఫికేషన్ ప్రక్రియ చేపట్టామని చెప్పారు. మానిటరింగ్, వెరిఫికేషన్ కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించామని పేర్కొన్నారు.